

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

గురువారం 5 ఫిబ్రవరి 2026 పేజీలు 8


# నూతన బడ్జెట్‌లో లక్షలామందికి ఇందిరమ్మ ఇండ్లు

- మూడుకోట్ల 15లక్షల మందికి సన్నబియ్యం ఇస్తున్నాం
- 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం
- గృహజ్యోతి కింద వ్యవసాయానికి ఉచితవిద్యుత్ ఇస్తున్నాం
- రైతు రుణమాఫీ కింద 25 లక్షల 30 వేల మంది రైతులకు రూ.21వేల కోట్లు ఇచ్చాం
- మిర్యాలగూడ రైస్ బోల్ ఆఫ్ తెలంగాణగా మారింది
- అత్యధికంగా వరి పండించే ప్రాంతం మిర్యాలగూడ
- 2 ఏళ్లలో ఎస్ఎల్బీసీని పూర్తి చేస్తాం
- ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మున్సిపాలిటీలలో రూ.2028 కోట్లు ఖర్చు చేశాం
- ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి..
- మిర్యాలగూడ బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి





**నల్గొండ ఉమ్మడి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**
ఏప్రిల్ లో నూతన బడ్జెట్లో మరోసారి లక్షలాది ఇందిరమ్మ ఇండ్లు పేదలకు ఇచ్చి పేదల ఆత్మగౌరవం పెంచే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన నల్గొండ జిల్లా మిర్యాలగూడ రూరల్ పరిధిలోని గూడూరు వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మాట్లాడారు . అంతకుముందు 200 కోట్ల రూపాయల వ్యయంతో మిర్యాలగూడ నియోజక వర్గంలో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రతిష్టా త్మకంగా రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా మూడు కోట్ల 15 లక్షల మందికి సన్న బియ్యం ఇస్తున్నామన్నారు .సన్నబియ్యంతో పాటు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం . దీంతో 50 లక్షల కుటుంబాలు వెలుగు చూస్తున్నాను. గృహజ్యోతి కింద వ్యవసాయానికి ఉచితవిద్యుత్ ఇస్తున్నామనిచెప్పారు. మిర్యా లగూడ రైస్ బోల్ ఆఫ్ తెలంగాణగా మారిందని,అత్యధికంగా వరి పండించే ప్రాంతం మిర్యాలగూడ అధునాతన రైస్ మిల్లులు ఇక్కడ ఉన్నాయన్నారు.రైతు రుణమాఫీ కింద 25 లక్షల 30 వేల మంది రైతులకు 21,000 కోట్ల రూపా యలు ఇచ్చామని ఎర్కొన్నారు.రైతు భరోసా కింద ప్రతిఎకరాకు 6000 చొప్పున ఒకేరోజు 9000 కోట్లు రైతుల ఖాతాలలో జమ చేసామని, మున్సిపల్ ఎన్ని కలు ముగిసిన వెంటనే మరోసారి రైతు భరోసా నిధులు రైతులకు ఖాతాలో వేస్తామన్నారు. దేశంలోనే లక్ష 10,000 కోట్ల రూపాయలు రైతుల సంక్షేమం కోసం ఖర్చు చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. ఆర్టీసీ బస్సులలో మహి ళలకు ఉచిత ప్రయాణం కల్పించామని తెలిపారు.ప్రతి సంక్షేమ పథకం ఆడబిడ్డలకు అంది స్తున్నామని, .పేద ప్రజల పిల్లలు చదువుకునేందుకు యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఒకటి 200 కోట్లతో నిర్మిస్తు న్నామన్నారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా 20 వేల కోట్లతో 100 పాఠశాలలు నిర్మిస్తు న్నాం. గతంలో ప్రభుత్వం ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ లు ఇచ్చిన పాపాన పోలేదు న్నారు. తమప్రభుత్వం మొదటివిడతలోనే నియోజకవర్గానికి 22,500 కోట్లతో నియోజకవర్గానికి 3500చొప్పున నాలుగున్నరలక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలందరూ మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు కావాలని అడుగుతున్నారని అన్నారు. ఏప్రిల్ లో నూతన బడ్జెట్‌లో లక్షలాది ఇండ్లను పేదవారికి ఇచ్చి పేదల ఆత్మగౌరవం పెంచేందుకు బాధ్యత తీసుకుంటుమన్నారు . రాష్ట్రంలోని అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని, 2 ఏళ్లలోఎస్ఎల్బీసీని పూర్తి చేస్తామని తెలిపారు. 70వేలమంది యువతకు ఉద్యోగాలు ఇచ్చామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు, స్వయం సహాయక సంఘాల మహిళలను1000 బస్సులకు యజమానులను చేసామని వెల్లడించారు.27 వేల కోట్ల రూపాయలను జీరో వడ్డీకి మహిళలకు రుణాలు ఇప్పించామని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలలో 17472 కోట్ల రూపాయలు ఖర్చు చేశామన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మున్సిపాలిటీలలో 2028 కోట్లు ఖర్చు చేశామన్నారు. భవిష్యత్తులో వేలాది కోట్ల రూపాయలను తెచ్చి అభివృద్ధి చేస్తాం . రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ,రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లా డారు.సమావేశానికి అధ్యక్షత వహించిన మిర్యాలగూడ శాసనసభ్యులు మిర్యాల గూడ అభివృద్ధికి నూతన మంజురీలకు పలు ప్రతిపాదనలను ముఖ్య మంత్రి ముందు ఉంచారు.కార్యక్రమంలోపార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, శాసన సభ్యులు బాలు నాయక్ ,వేముల వీరేశం, పద్మావతి రెడ్డి, వంశీకృష్ణ, కుందూరు జైవీర్ రెడ్డి, వేముల వీరేశం, మందుల సామేల్, పర్యాటకశాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ,తదితరులు ఉన్నారు.

## ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాటు చేయాలి



### పోలీస్ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి
### నేరేడుచర్ల పిఎస్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ నరసింహ


**నేరేడుచర్ల, మేజర్ న్యూస్ః**
జిల్లా ఎస్పీ నర్సింహ మంగళవారం రోజున నేరేడు చర్ల పోలీస్‌స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ నిర్వహణరికార్డుల నిర్వహణను పరిశీలించారు. పోలీస్ సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని రాష్ట్ర పోలీస్ శాఖ నూతనంగా చేపట్టిన ఇంటి వద్ద నుండే ఎఫ్ఐఆర్ అనే కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. నేరేడుచర్ల మున్సిపాలిటీ కేంద్రంలో జరుగుతున్న ఎన్నికలకు సంబంధించి పటిష్ట ఏర్పాట్లు చేసుకోవాలని ముందుగానే పోలింగ్ కేంద్రాలను, వాటి పరిసరాలను పరిశీలించుకోవాలని ఆదేశించారు. ఎన్నికల నిర్వహణ అధికారులతో సమన్వయంగా పనిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కృషి చేయాలని సూచించారు. ఓటర్లు ప్రలోభాలకు గురికాకుండా అక్రమ రవాణా అసాంఘిక కార్యకలాపాలపై నిఘా ఉంచాలని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో పౌరులు ఎన్నికల నియమావళికి కట్టుబడి నడుచుకోవాలని నివాహవాలి ఉల్లంఘనకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

గత ఎన్నికల్లో నేరా లకు పాల్పడ్డ వారిపై సమస్యలు సృష్టించే అవ కాశం ఉన్న వ్యక్తులపై పోలీసు నిఘా ఉంచాలని కోరారు. మున్సిపల్ వార్డుల ఎన్నికలకు బరిలో ఉన్న అభ్యర్థులు నిబంధనల ప్రకారం ప్రచారం చేసుకో వాలని ప్రజలను ప్రలోభాలకు గురి చేయకూడదని సూచించారుఎస్పీ వెంట స్థానిక ఎస్సై రవీందర్, సిబ్బంది ఉన్నారు.

## ఎన్నికల ప్రవర్తన నియమావళిని విధిగా పాటించాలి



**మోత్కూర్, మేజర్ న్యూస్:** మున్సిపల్ ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని విధిగా పాటించాలనిజిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు ఎం శ్రీనివాస్,ప్రత్యేక అధికారి సురేష్, మున్సిపల్ కమిషనర్ కె సతీష్ కుమార్ అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయు అభ్యర్థుల ఎన్నికల ఖర్చులు, ప్రవర్తన నియమావళి పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించి ఖర్చుల వివరాలను తూచా తప్పకుండా వెల్లడించాలని సూచించారు. ఒక అభ్యర్థి లక్ష రూపాయలు దాటకుండా ఖర్చు చేయాలన్నారు. బ్యాంకు ఖాతా ద్వారా మాత్రమే ఖర్చు చేయాల్సి ఉంటుందన్నారు. చేతి ఖర్చులు 10 వేలకుమించొద్దన్నారు. లక్షకు మించి ఖర్చు చేసినట్లయితే గెలుపును రద్దు చేయనున్నట్లు, ఓడిన అభ్యర్థులు అయితే మూడు సంవత్సరాల వరకు మరి ఏ ఎన్నికలకు పోటీ చేయుటకు అనర్హులుగా ప్రకటించబడతారన్నారు. మున్సిపల్ చట్టం 2019 ప్రకారం శిక్షార్హులవుతారన్నారు. ఎన్నికల కార్యకలాపాలన్నిటికీ ఎన్నికల అధికారుల అనుమతి తప్పనిసరి అని తెలిపారు. అభ్యర్థులకు ఇచ్చిన ఫార్మాట్లో మూడు దశలలో ఖర్చుల వివరాలు చూపాలని వివరించారు. అభ్యర్థులు పెట్టే ఖర్చులు, ప్రచారంలో నిఘాఉంటుందని జాగ్రత్తగా వ్యవహరించి మున్సిపల్ ఎన్నికలు సజావుగా జరిగేలాచూడాలని కోరారు. ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయవద్దన్నారు. అభ్యర్థులకుతగు సలహాలు, సూచనలు అందించడానికి ఎన్నికల సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ శాంతిభద్రతలకువిఘాతం కలగకుండా అభ్యర్థులు వ్యవహరించాలని సూచించారు. నియమ, నిబంధనలను పాటించి ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్వోలు, ఏఆర్వోలు, ఎన్నికలలో పోటీ చేయు వివిధ వార్డుల అభ్యర్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# హుజూర్ నగర్, కోదాడ మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకోవాలి

## సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించండి
## విభేదాలు లేకుండా సమన్వయంతో ముందుకు సాగండి
## గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి
## అభ్యర్థులకు దిశా నిర్దేశం చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పద్మావతి రెడ్డి



**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:** జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో హుజూర్ నగర్ కోదాడ మున్సిపాలిటీలను కైవసం చేసుకునే విధంగా పనిచేయాలని విభేదాలు లేకుండా అందరి సమయముతో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియపరుస్తూ ముందుకు సాగాలని రాష్ట్ర నీటిపారుదల,ర పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు బుధవారం స్థానిక మంత్రి క్యాంప్ కార్యాలయంలో రెండు నియోజకవర్గాల పోటీలో ఉన్న అభ్యర్థుల కు దిశనిర్దేశం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలిపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని సూచించారు కోట్లాది రూపాయలతో చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలపై ఓటర్లకు వివరిస్తూ తమ అమూల్యమైన ఓటు హస్తం గుర్తుపై వేసి గెలిపించాలని వాటర్ మాషలను ఓటర్ మహాశయులను కోరాలని కోరారు పార్టీలో వర్గ విభేదాలు కు తావివ్వకుండా పనిచేయాలన్నారు కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు అభిమానులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని కోరారు బరిలో ఉన్న అభ్యర్థులందరూ విజయం సాధించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్నేని బాబు చలసాని శ్రీనివాసరావు దొంగరి వెంకటేశ్వర్లు బార్ సుబ్బారావు కౌన్సిలర్లు అభ్యర్థులు తన్నీరు మల్లికార్జునరావు దొంతి రెడ్డి పద్మ కోతి సంపత్ రెడ్డి అమరబోయిన సతీషు దొంతగాని శ్రీనివాస్ గౌడ్ గుండు వెంకటేశ్వర్లు తండు ప్రసాద్ పులిచింతల వెంకటరెడ్డి తేజ వత్తు రవి నాయక్ సైదులు నాయక్ తదితరులు ఉన్నారు

# నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం



**బీబీనగర్,మేజర్,న్యూస్:** మండలంలోని రాఘవపురం గ్రామానికి చెందిన గుంటిమీది బంగారి చాలా రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందారు.మంగళవారం గ్రామ సర్పంచ్ సిద్ధ గొని శ్రీకాంత్ గౌడ్ మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులుపొట్టోళ్ళ శ్యామ్ గౌడ్5వేల రూపాయలుసర్పంచ్ సిద్దగోని శ్రీకాంత్ గౌడ్ 3000 రూపాయలు, అంబటి కిషన్ 50 కేజీల బియ్యం మృతుని కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు తోరుపునూరి రవి,పొట్ట మంగమ్మ,గుంటిమిది విజయ,మాజీ సర్పంచ్ రక్తాన్ని స్వప్నకృష్ణ,గ్రామ శాఖ అధ్యక్షుడు మేకల కుమారస్వామి,సిద్దగోని యాదగిరి,రక్తని జంగయ్య,జక్కి రమాదేవి,కోర్ని పాండు, కోర్ని రమేష్ సిద్దగోని బాలరాజ్, మేకల కృష్ణ, పబ్బతి సురేష్, కొమ్ము మధు, జక్కి యాదగిరి, సిలివేరు రమేష్,జక్కి రవి, గోలనకొండ మురళి,టంటం సురేష్,బండారి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారు



**మర్రిగూడ, మేజర్ న్యూస్:** పోటీ ప్రపంచంలో ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని చండూరు రెవెన్యూ డివిజన్ అధికారి శ్రీదేవి, తాసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులు అన్నారు. బుధవారం వారు కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల, మర్రిగూడ హై స్కూల్ లో పి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఒకప్పుడు గ్రామాల్లో ఆడపిల్లల చదువు అంటే పెద్దగా ప్రాధాన్యం ఉండేది కాదని ప్రస్తుతం కాలం మారిందని ఇప్పుడు ఆడపిల్లలు విద్య, వైద్యం, క్రీడలు, రాజకీయాలు, సాంకేతిక రంగం ఒలింపిక్స్‌లో పతకాలు సాధించడం నుంచి అంతరిక్షంలో అడుగుపెట్టే వరకు ఆడపిల్లలు ప్రపంచానికి తమ సామర్థ్యాన్ని చూపిస్తున్నారని తెలిపారు. పుస్తకాలకే పరిమితం కాకుండా సాయంత్రం సమయంలో ఆటలు ఆడి మానసిక ఉల్లాసాన్ని పొందాలని సూచించారు. బాలిక చదువు దేశ అభివృద్ధికి బాటలు వేస్తుందని ఫౌండేషన్ ఇచ్చిన పుస్తకాలను పూర్తిగా చదవగలిగితే మంచి ర్యాంకులు సాధించవచ్చని విద్యార్థులకు వారు సూచించారు. బాలికల చదువు అభివృద్ధి కోసం పుస్తకాలను అందజేస్తానని తాసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులు తెలిపారు. పుస్తకాలను కష్టంతో కాకుండా లక్ష్యాన్ని గురిపెట్టి ఇష్టపడి చదవాలని విద్యార్థులకు వారు సూచించారు. హాస్టల్లో ఉండి చదివి నేడు ఈ స్థాయికి వచ్చినట్లు ఆర్డీవో శ్రీదేవి తాసిల్దార్ శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మునయ్య, పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి, సీనియర్ పాత్రికేయులు మహేశ్వరం సతీష్, పి ఆర్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చెల్లం పాండురంగారావు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# 15వ వార్డులో కొణతం జోరు



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:**నేరేడుచర్ల మున్సిపల్ పీఠం జనరల్ స్థానం కేటాయించడంతో నేరేడుచర్ల లోని 15 వార్డులలో కేవలం మూడు స్థానాలు మాత్రమే జనరల్ కావడంతో గట్టి పోటీ నెలకొంది. ఈ నేపథ్యంలో అధికార పార్టీ చైర్మన్ రేసులో ఉన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుణకం చిన్న వెంకటరెడ్డి ఎన్నికల బరిలో నిలుస్తుండగా ఇప్పటికే ఇంటింటి ప్రచారంతోపాటు, వ్యక్తిగతంగా ప్రతి ఒక్కరిని కలిసి ఓటును అభ్యర్థిస్తూ ప్రచార పర్వంలో ముందున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి హుజూర్నగర్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తూ ఇప్పటికే పలు కోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధి ప్రదాతగా పేరు పొందిన ఉత్తం సారథ్యంలో చైర్మన్ పీఠం నేరేడుచర్లలో కైవసం చేసుకునేందుకు చేస్తున్న ప్రయత్నంలో భాగంగా 15వ వార్డు కౌన్సిలర్ గా కొనతం చిన్న వెంకటరెడ్డిని 15వ వార్డులోని అన్ని వర్గాల ప్రజల నుండి మంచి ఆదరణ లభిస్తుంది. 15వ వార్డు ప్రజలకు కొనతం చిన వెంకట్ రెడ్డి వ్యక్తిగతంగా, పార్టీపరంగా మంచి సంబంధాలు కలిగి ఉన్న నేపథ్యంలో గెలిచేందుకు మంచిఅవకాశాలు ఉన్నాయని విశ్లేషకులుఅభిప్రాయపడుతున్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చైర్మన్ గా అవకాశం కల్పిస్తే 15వ వార్డు సమస్యలు పరిపూర్ణంగా పరిష్కారం అవుతాయి అన్న ఆలోచనల్లో ఓటర్లు ఉన్నారు.

# బోడ శేఖర్ ని కుటుంబ సభ్యులకు పరామర్శ



**నార్కెట్ పల్లి, మేజర్ న్యూస్:** మేడారం సమ్మక్క సారక్క వన దేవతలు దర్శించుకుని తిరిగి వస్తున్న క్రమంలో సోమవారం సాయంత్రం ఆత్మకూరు మండలంనీరుకుల్లాక్రాస్ రోడ్ వద్ద ఘోర ప్రమాదం జరిగింది. నార్కట్ పల్లి మండలానికి చెందిన బోడ శేఖర్, బుర్ర శివ, అనిలు, యామనగంటి వెంకన్న,జిల్లా ప్రవీణ్, ఆదివారం సాయంత్రం మేడారం జాతరకు వెళ్లారు. వన దేవతలను దర్శించుకుని సోమవారం మధ్యాహ్నం ఇంటికి వస్తున్న గా ఈ ప్రమాదం జరిగింది ప్రమాదంలో ట్రాలీ డ్రైవర్ పక్కన కూర్చున్న బోడ శేఖర్ అక్కడికి అక్కడే మృతి చెందగా నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. ఇది జరిగిందని తెలిసిన వెంటనే హటావుటిన నార్కట్ పల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చేరిపోతుల భరత్ గౌడ్ పోస్టుమార్టం అనంతరం నార్కెట్ పల్లి గ్రామానికి తీసుకొచ్చిన వెంటనే వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి యానాల రాంరెడ్డి మాజీ సర్పంచ్ నార్కట్పల్లి ఉపసర్పంచ్ షామా శిరీష ప్రవీణ్ రెడ్డి వేముల నరసింహ బాణాల భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సంఘ బంధం భవన నిర్మాణానికి శంకుస్థాపన



**మునుగోడు,మేజర్ న్యూస్:**మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి చొరవతో ఎంజిఎన్ఆర్ఈజిఎస్ కింద పది లక్షల రూపాయల వ్యయంతో మంజూరు అయిన సంఘ బంధం నిర్మాణానికి బుదవారం గ్రామ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుతో కలిసి కొబ్బరికాయ కొట్టి శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ మహిళా సంఘాల అభివృద్ధికి ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. మహిళలు స్వయం ఉపాధి కార్యక్రమాలతో పాటు సమావేశాలు నిర్వహించుకునేందుకు సద్వినియోగం చేసుకోవాలి కోరారు.గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డికి గ్రామస్తులు, మహిళా సంఘాల సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, గ్రామ సర్పంచ్ మాలుగు శ్రీను,ఉప సర్పంచ్ బోయ లక్ష్మీప్రసన్న సతీష్వార్డు సభ్యులు మహేశ్వరం భరత్,గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేష్,అంగన్వాడీ టీచర్ మంజుల,దేవాలయ చైర్మన్ మునుకుంట్ల మల్లయ్య,నందిపాటి రమేష్, మునుకుంట్ల గోపాల్, మునుకుంట్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పుట్టినరోజు వేడుకలు



**చింతపల్లి, మేజర్ న్యూస్:** చింతపల్లి మండలం పోలేపల్లి రాంనగర్ గ్రామ పంచాయతీ చెందిన మాజీ ఎంపీటీసీ మునుకుంట్ల.. శేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ కొప్పుల .జంగయ్య గౌడ్ పుట్టినరోజు సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు. సర్పంచ్ దొంతగోని .యాదమ్మ, జిల్లా యువ నాయకులు డి .శేఖర్ గౌడ్, మదార్, చింతపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, పోలేపల్లి రాంనగర్ కాంగ్రెస్ కార్యకర్తలు, బోటుమిది తండా సర్పంచ్ , గ్రామస్తులు , స్నేహితులు. తదితరులు ఉన్నారు.

# ఘనంగా మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం

## పాల్గొన్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న



**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:** గుర్రంపోడ్ మండలం కొప్పోలు గ్రామంలోని శ్రీ పార్వతీ సమేత బుగ్గ రామలింగేశ్వర స్వామి సన్నిధిలో ద్వాదశ జ్యోతిర్లింగాలకు మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కొప్పోలు శివయ్య స్వాముల ఆహ్వానం మేరకు, మాజీ సర్పంచ్ గురుస్వామి తిరుగుడు లింగారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ విశేష పూజా కార్యక్రమాల్లో బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాండన్న గారు శివయ్యకు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి, అనంతరం ఏర్పాటు చేసిన మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి దాతగా వ్యవహరించారు. భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రంజిత్ యాదవ్, బుడ్డారెడ్డి గూడెం నూతన సర్పంచ్ సింగం బాలకృష్ణ యాదవ్, తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్ కుమార్ రెడ్డి, తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి,ఐతగోని పరమేష్ గౌడ్, తేలుకుంట్ల రవికుమార్, బొల్లం శంకర్ యాదవ్, అయితరాజు రాము, కన్నెబోయిన నిరంజన్ తదితర శివయ్య స్వాములు పాల్గొన్నారు అయితరాజు సైదులు, బొమ్ము నాగరాజు స్వామి, కన్నెబోయిన నాగరాజు, చింతల మహేష్, చింతల నాగయ్య, కునూరు సైదిరెడ్డి, వంగూరి నరేష్, బుసిరెడ్డి మట్టారెడ్డి, కోడుమూరు వెంకటరెడ్డి, జూనూతల మద్ది వెంకటేశ్వర రెడ్డి కొప్పోలు, ఆరె గూడెం గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



**కనగల్, మేజర్ న్యూస్:** మండలంలోని ధర్వేశిపురం స్టేజి వద్దగల శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో బుధవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంకుమార్చన, అభిషేకాలు, పసుపు కుంకుమలు సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. ఆలయం ముందున్న శివుని విగ్రహానికి కొబ్బరి కాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. కోరిన కోరికలు తీరాలని ముడుపులు కట్టి మొక్కులుసమర్పించుకున్నారు. మరికొంతమంది భక్తులు బోనాలతో వచ్చి డప్పు చప్పుళ్ల నడుమ ఆలయ ప్రదర్శన చేసి అమ్మవారికి ఇష్టమైన నైవేద్యం సమర్పించారు. ఇది ఇలా ఉంటే భక్తులకు ఎలాంటి అసౌకర్లు కలవకుండా ఆలయ సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు మల్లా చారి, ఉమామహేశ్వరరావు,శ్రీను, ఫణి కుమారూ, సిబ్బంది రాజయ్య నాగరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మీరు కుమ్మక్కై ఏకగ్రీవం చేసుకుంటే.. మా పరిస్థితి ఏంటి..

**పది రోజులు ప్రచారం లేక నష్టంతో పాటు ఓటుకు నోటు ఎవరిస్తారు.**

**ఏకగ్రీవమైన వార్డు లలోని ఓటర్ల ఆవేదన**

**కోదాడ, మేజర్ న్యూస్:** ఎన్నిక ఏదైనా ఏకగ్రీవైతే ప్రభుత్వం ప్రోత్సాహకాలు తోపాటు నిధులు అధిక శాతం ఇస్తున్న విషయం తెలిసింది. ఏకగ్రీవం కావడం అనేది సమాజంలో ఒక మంచి పరిణామమే. కానీ ఓట్లు వేసే ప్రజలు మాత్రం ఏకగ్రీవంపట్ల విభిన్నమైన వాదనను వారి ఆవేదనను వెలుబుచ్చుతున్నారు . ఐదుసంవత్సరాలకు ఒకసారి జరిగే మున్సిపల్ ఎన్నికలను వచ్చాయని పది రోజులపాటు మాకు ఎంతో కొంత ఉపాధితోపాటు ఓటు కు నోట్ కు ఇస్తారని ఆశతో ఉన్న ఓటర్లకు ఏకగ్రీవం తో నిరుత్సాహం కనబరుస్తున్నారు. నామినేషన్ వేసేటప్పుడు నామినేషన్ల గడువు ముగిసే నాటికి డి అంటే డి అనుకుని పోటీలో ఉండకుండా మీరు మీరు కుమ్మక్కై జేబులు నింపుకొని ఏకగ్రీవ అయితే మా పరిస్థితి ఏంటి అని మనసులో మాటను చెప్పుతూనే,మాకు ఏకగ్రీవ వద్దు ఎన్నికలే ముద్దు అంటూ ఆందోళనలే చేస్తున్నారు. అందుకు ఉదాహరణ కోదాడ మున్సిపాలిటీకి మంగళవారంతో ముగిసిన నామినేషన్ల గడువులోపు మున్సిపాలిటీ పరిధిలోని మూడు వార్డులు ఏకగ్రీవం ఆయన విషయం తెలిసింది. అందులో రెండు వార్డులలో ప్రజలు రోడ్డు ఎక్కకుండా బయట మాత్రం ఇవే గుసగుసలు మాట్లాడుకుంటున్నారు. ఇకపోతే కొమర బండ లోని ఒక వార్డు లో ఇద్దరు బలమైన అభ్యర్థులు పోటీ చేశారు. ఓటర్లు మా త్రం మాపండగ పండిందని ఆనంద పడుతున్న వారికి వార్డు ఏకగ్రీవం అయిందని తెలియగానే వారిలో ఆగ్రహం కట్టలు తెంచుకొని ప్రచార కూలి తోపాటు ఓటుకు నోటు డబ్బులు భారీగా వచ్చేవి రాకుండా పోయాయని ఆవేదన చెందుతూ, మాకు ఏకగ్రీవం వద్దు ఎన్నికలే ముద్దు అంటూ మా వార్డులో ఎన్నికలు జరిపించాలి అంటూ ఏకంగా రహదారిపై వచ్చి ఆందోళన చేశారంటే అర్థం చేసుకోవచ్చు. నిజంగా ఎన్నికల కోసమా లేక ఆదాయం పోయిందని పలువురు చర్చించుకుంటున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**సూర్యాపేట టౌన్, మేజర్ న్యూస్:** సూర్యాపేట జిల్లా కేంద్రం వైట్ హౌస్ లో బుధవారం 31 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కొండపల్లి దిలీప్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుండి వెన్న శ్రీనివాస్ రెడ్డి, కవిత, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, తదితరులు ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ వారిని పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

## రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్ కు ఎంపిక



**కనగల్, మేజర్ న్యూస్:** కనగల్ మోడల్ స్కూల్ కు చెందిన విద్యార్థిని వింజమూరి ఝాన్సీ ఝాన్సీ రాష్ట్రస్థాయి రాష్ట్రస్థాయి సోషల్ టాలెంట్ టెస్టో ఎంపిక అయింది. ఫిబ్రవరి 2న ఫిబ్రవరి 2న నల్గొండ డైట్ కాలేజీలు నిర్వహించిన ఝాన్సీ రెండవ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి అర్హత స్థాయి నిలిచింది.చింది. ప్రిన్సిపల్ థామస్య తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు ఝాన్సీని అభినందించారు.

## వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం



**మునగాల, మేజర్ న్యూస్:** మునగాల మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులో ఉన్న ఇందిరా అనాధాశ్రమం లో బుధవారం జగన్నాధపురం గ్రామం కి చెందిన షేక్ మాహిరుద్దీన్ జ్ఞాపకార్థం అన్న దాన కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో ఆశ్రమ నిరవక ంరాలు నాగిరెడ్డి విజయమ్మ. షేక్ ఖాదర్.షేక్ నాగుల్, మీరా షేక్ షఫద్దీన్ షేక్ రఫీ,పాతకోట్ల నాగరాజుఅంజయ్య.లంజపల్లి శ్రీను.పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగంలో మౌలికమైన మార్పు తీసుకురావాలి

**కనగల్, మేజర్ న్యూస్:** వ్యవసాయ 2025 26 ఎఫ్ఎం యాంత్రికనులో భాగంగాతెలంగాణ ప్రభుత్వంయాంత్రికరణ పనిముట్లు అందజేస్తున్న వ్యవసాయ అధికారి బుధవారం వ్యవసాయదారులకు, రైతులకు అందజేశారు.12 రోటవేటర్,13 పవర్ స్ప్రేయర్ పనిముట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ రంగాన్ని తెలంగాణ రాష్ట్రంలో ముందు ఉంచాలని పేర్కొన్నారు. అధిక దిగుబడిని ఇచ్చే విత్తనాలతో పాటు, వ్యవసాయ పనిముట్లను ఉపయోగిస్తూ వ్యవసారంగాన్ని ముందుకు తీసుకుపోవాలి అన్నారు. లబ్ధిదారులకు మంజూరైన పనిముట్ల తో పాటు వాటి యొక్క పనితీరుని వారికి వివరించారు. కార్యక్రమంలో కనగల్ గ్రామపంచాయతీ సర్పంచి నర్సింగ్ మురళీధర్ గౌడు,వ్యవసాయ విస్తరణ అధికారులు విజయలక్ష్మి, నవీన్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అండతో వార్డు ను అభివృద్ధి చేస్తా.



**కోదాడ, మేజర్ న్యూస్:** కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిని వాడపల్లి రంగమ్మ బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డులోని గణనాథుని వద్దా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తన ప్రచారన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన భర్త వార్డు ప్రజల అభిమాన నాయకుడు మాజీ సర్పంచ్ వాడపల్లి వెంకటేశ్వర్లు ఆశీస్సులతో వార్డు లో అభివృద్ధి చేయడమే కాక ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తాను పోటీ చేస్తున్నానని, వార్డు ప్రజలు తనను ఆశీర్వదించాలని కోరారు. గడపగడపకూ వెళ్లి కాంగ్రెస్ పార్టీ హామీలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల అరెస్ట్



కనగల్, మేజర్ న్యూస్: నల్లగొండ జిల్లా మిర్యాలగూడ సీఎం రేవంత్ రెడ్డి మీటింగ్ కు, బహిరంగ సభను పురస్కరించుకొని బుధవారం కనగాల మండలం యూదా గ్రామాలకు చెందిన కనగల్ పోలీసులు అరెస్ట్ చేసి పోలీసు తరలించారు. అనంతరం సొంత పూజితపై విడుదల చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు కనికట్టుకొని అక్రమ రక్షణను అరికట్టాలని నినాదాలు చేశారు. అరెస్ట్ అయిన వారిలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అయితే గొని యాదయ్య గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు యాదయ్య, పగిళ్ల యాదయ్య,మామిడాల శివ , శ్రీహరి, శంకర్ నాథ్, శిరసాల కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**బీబీనగర్,మేజర్ న్యూస్:** మండలంలోని రాయరావుపేట గ్రామానికి చెందిన చినాల జంగయ్య యాదవ్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు.వారి కుటుంబానికి మాజీ ఎంపీపీ సుధాకర్ గౌడ్ 5000 రూపాయలు, చినాల వెంకటేష్ యాదవ్ 5000 రూపాయల ఆర్థిక సాయం బుధవారం మృతిని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినవి

నేను అనగ మెరుగు పాండురంగం తండ్రి బాలరాజు భువనగిరి యాదాద్రి జిల్లా. వలిగొండ మండలం నర్సాపురం గ్రామం తెలియజేయునది ఏమనగా హైదరాబాదు నుండి నర్సాపురం గ్రామానికి వచ్చే ప్రయాణంలో నాయక్క డాక్యుమెంట్ ఒరిజినల్ పోయినది. గ్రామం మీర్ పేట్ మండలం సరూర్ నగర్ సర్వేనెంబర్ 39 ప్లాట్ నెంబర్ 729/1 కలదు.నా డాక్యుమెంట్ దొరికినవారు నాకు ఇవ్వగలరని మనవి నాయొక్క ఫోన్ నెంబర్.7673909009 కు సమాచారం ఇవ్వగలరని మనవి.

# దాతల సహకారంతో జాన్ పహాడ్ దర్గా అభివృద్ధి

## జాన్ పహాడ్ దర్గా కు సహకరించని వక్ఫ్ బోర్డ్ అధికారులు, కాంట్రాక్టర్లు
## కలెక్టర్ ఆదేశాలు పాటించని కాంట్రాక్టర్లు, వక్ఫ్ బోర్డ్ అధికారులు

**పాలకీడు, మేజర్ న్యూస్**


సూర్యాపేట జిల్లా పాలకవీడుమండల పరిధిలోని జానపహాడ్ దర్గాలో ప్రతి శుక్రవారం, ఆదివారం లలో భక్తులు తమ మొక్కులు తీర్చుకొనేందుకు అధిక సంఖ్యలో వస్తుంటారు. ప్రతి సంవత్సరం జనవరి లో మూడవ వారం ఉర్సు జాతర మహోత్సవం జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ కి చేరువలో తెలంగాణలో ని కృష్ణా నదికి దగ్గరలో ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల కుల, మతాలకు అతీతంగా, . నమ్మిన భక్తుల కోర్కెలు తీర్చే దైవంగా, మత సామరస్యానికి ప్రతీకగా జాన్ పహాడ్ సైదులు బాబా కు ఘనమైన చరిత్ర ఉంది. భక్తులు తమ కోర్కెలు తీరితే కందూరు. పేరిట మొక్కులు చెల్లించుకుంటారు. సంతానం లేని వారు సంతానం కలిగితే సైదులు బాబా పేరును పుట్టిన బిడ్డలకు నామకరణం చేస్తుంటారు. సుమారు 400 ఏండ్ల పైబడి చరిత్ర ఉన్న ఈ జాన్ పహాడ్ దర్గా అసంఖ్యకమైన ప్రజలు అపారమైన భక్తి శ్రద్ధలతో పూజిస్తున్న ఈ సైదులు బాబాకి 57ఎకరాల వ్యవసాయ భూమి పాలకవీడు మండల కేంద్రంలో ఉన్నది. ఈ యొక్క భూమి నుండి వచ్చే కౌలు దర్గాకు వచ్చే ఆదాయం. 1987లో తెలంగాణ వక్ఫ్ బోర్డు అదీనంలో కి తీసుకోవటం జరిగింది. వర్ఫ్ బోర్డు అదినంలో కి వెళ్లిన దగ్గరనుండి ఇప్పటివరకు వర్ఫ్ బోర్డు వారు దర్గా అభివృద్దకి ఎలాంటి నిధులు కేటాయించటం లేదు.

**దర్గా నిర్వహణకు వేలం పాట..**

వర్ఫ్ బోర్డు అదీనం లో కి వెళ్లినదగ్గరనుండి సంవత్సరం వీరం పాటలు నిర్వహించేవారు. ప్రస్తుతం ఈ దర్గా యొక్క సంవత్సరం పాట కోటి రూపాయలుగా నడుస్తున్నది. ఈ యొక్క పాట దక్కించుకోవడం కోసం గుత్తేదారులు పోటీపడి ఎక్కువగా పాడి పాట దక్కించుకొని ఆ యొక్క డబ్బులు సంపాదించడం కోసం భక్తులపై విపరీతమైన రేట్లు పెట్టి భక్తుల నుంచి దోచుకోవటం ఎక్కువ అయిపోతుంది అని ప్రజలకు అగోలు పెడుతున్నారు. వారాలపాటయితే వారానికి రెండు లక్షల చొప్పున ఏ వారం డబ్బులు ఆ వారం వర్క్ కూడా అధికారులు చెల్లించడం జరుగుతుంది.

**దర్గా అభివృద్ధికి నిధులివ్వని వర్ఫ్ బోర్డు..**

వారాల పాటలు, సంవత్సరం పాటలు నిర్వహించి గుత్తేదారుల నుంచి డబ్బులు వసూలు చేసుకోవడం తప్ప భక్తుల నుంచి వచ్చిన ఆదాయంలో ఏ ఒక్క రూపాయి కూడా దర్గా అభివృద్ధి కానీ, భక్తుల సౌకర్యార్థం కానీ వర్ఫ్ బోర్డు ఖర్చుపెట్టిన దాఖలాలు లేవు.



**లాభార్జనీ ధ్యేయంగా గుత్తేదారులు..**

కాంట్రాక్ట్ దక్కించుకోవాలని ఆలోచనతో వేలం పాటలు ఎక్కువ పాడి, దర్గా పాఠను దక్కించుకొని వారు పెట్టిన ఖర్చు కుంటే డబల్ సంపాదించాలని ఆలోచనతో ప్రతి చోటా రేట్లు పెంచి ఎక్కువ ధరలకు విక్రయించి, భక్తుల నుండి డబ్బులు రాబట్టటమే ధ్యేయంగా పనిచేస్తున్నారు.

**దాతల సహకారంతో జాన్ పహాడ్ దర్గా అభివృద్ధి..**

జాన్ పహాడ్ దర్గా అభివృద్ధికి వర్ఫ్ బోర్డ్ వారు గాని, దర్గా కాంట్రాక్టర్ దక్కించుకున్నవారుగాని సహకరించకపోయినా, భక్తులు తమ కోరికలు నెరవే రియాన్ని విరాళాల ద్వారా కొంత అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయి. డెక్కన్ సిమెంట్ లిమిటెడ్ వారి సహకారంతో భక్తులకు స్నానాలు గదులు, దర్గా చుట్టూరా సిసి రోడ్డు, నాయి బ్రాహ్మణులకు షడ్ ఏర్పాటు, వాటర్ ట్యాంకు, కుళాయిలు ఏర్పాటు మొదలగు కార్యక్రమాలు చేయడం జరిగింది. సజ్జాపురం చెందిన ఎర్రగుంట్ల నాగయ్య అను వ్యక్తి రెండు లక్షల రూపాయలతో సపాయి బాయి క్లీన్ చేయించడం జరిగింది. వరంగల్ కు చెందిన ఐఏఎస్ సోదరులు ఐదు లక్షల రూపాయలతో , దర్గాకు ముందు ఐరన్ మెటల్ తో భారీ షెడ్డు ఏర్పాటు చేయడం జరిగింది. ఆదాని సిమెంట్ వారి సహకారంతో సఫాయి బావి వద్ద స్నానాలు గదులు నిర్మించటం జరిగింది.

**ధరల పట్టిక ఏర్పాటు చేయకపోవడం...**

జనవరి 13వ తారీకున జాన్పాడుదర్గాలోని జెపిఎస్ ఫంక్షన్ హాల్ లో ఉరుసు నిర్వాణకై అన్ని శాఖల వారితో సూర్యాపేట కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సమావేశం లో పలువురు ప్రజలు నాయకులు దర్గా దగ్గర ధరల పట్టికలు ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. కలెక్టర్ స్పందిస్తూ వాక్కు బోర్డు అధికారులకు ధరలు పట్టికలు ప్రతి చోటా ఏర్పాటు చేయాలని సూచించడం జరిగింది. జనవరి 23న ఉర్సు అయిపోయి రెండో శుక్రవారం వసు_న్నా గాని ఇంతవరకు ధరల పట్టిక పెట్టకపోవడంపై ప్రజలు మండిపడుతున్నారు కలెక్టర్ మాటకే విలువ లేకుండా పోయిందా అని ప్రజలు అనుకుంటున్నారు.

## హుజూర్నగర్ లో పార్టీ ప్లస్ ఇంచార్జి మైనస్



**నేరేడుచర్ల, మేజర్ న్యూస్:** హుజూర్నగర్ నియోజకవర్గంలో మునిసిపల్ ఎన్నికల నగారా మోగినప్పటి నుండి ఎన్నికల ప్రచారం రూపొందుకుంది . ఒకప్పుడు బలమైన ప్రత్యర్థి ఉత్తంకుమార్ రెడ్డి భార్య ఉత్తమ పద్మావతిని బై ఎలక్షన్ లో ఓడించి కాంగ్రెస్ కి పట్టున్న హుజూర్నగర్ స్థానాన్ని టిఆర్ఎస్ కైవసం చేసుకుని స్థానిక సంస్థలు మెజారిటీ స్థానాలు పొంది హుజూర్నగర్, నేరేడుచర్ల మున్సిపల్ స్థానాలు కైవసం చేసుకున్న బి ర్ ఎస్ తర్వాతి సాధారణ ఎన్నికల్లో ఓటమి చెందిన బలమైన క్యాడర్ బిఆర్ఎస్ వెంటే ఉండడంతో ఓడిన ఎమ్మెల్యే బిజెపిలో చేరినా నియోజకవర్గ కేడర్ మాత్రం చెక్కుచెదరకుండా ఉంది. బిఆర్ఎస్ అధినాయకత్వం సరైన ఇన్చార్జిని ఇవ్వకుండా రాష్ట్ర నాయకుడు ఒంటెద్దు నరసింహారెడ్డిని నియోజకవర్గ ఇన్చార్జిగా ప్రకటించినప్పటి నుండి అడపాదడప మొక్కుబడిగా వచ్చిపోతూ కార్యకర్తలకు, నాయకులకు ప్రత్యామ్నాయ రాజకీయం బలమైన రాజకీయం చేయగలిగిన అండగా లేడన్న విమర్శలు ఎదుర్కొంటూ తమకు తామే వారి ప్రాంతాల్లో పార్టీని గట్టి ఎక్కిస్తున్న పరిస్థితి. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఇన్చార్జి ప్రమేయం అంతగా లేనప్పటికీ టిఆర్ఎస్ శ్రేణులు వారి పట్టు సాధించే ప్రయత్నం చేసి ఊహించిన దానికన్నా ఎక్కువ విజయం సాధించారు. ప్రస్తుతం జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో సైతం ఇన్చార్జిగా ఎంపిక చేసిన అభ్యర్థులకు బలమైన భరోసా ఇవ్వడంలో వెనుకబడ్డారని , అధికార పార్టీ అందులో రాష్ట్రంలో ప్రధాన మంత్రి పదవిలో ఉన్న ఉత్తంకుమార్ రెడ్డి నియోజకవర్గం కావడం ఆ స్థాయిలో బలమైన ప్రత్యామ్నాయ శక్తిగా ఢీకొనడంలో పూర్తిగా విఫలమయ్యారని టిఆర్ఎస్ శ్రేణులు గుసగుసలాడుతున్న పరిస్థితి. బలమైన నియోజకవర్గ నాయకత్వం ఉంటే కాంగ్రెస్ ని ఢీకొనే సత్తా టిఆర్ఎస్ శ్రేణులకు ఉన్నప్పటికీ ఇన్చార్జి వైఫల్యమే రేపు జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రభావం చూపే ప్రమాదం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. బలమైన నాయకుడ్ని హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జిగా అధిష్టానం నియమిస్తే ఊహించని ఫలితాలు బిఆర్ఎస్కు వచ్చే అవకాశం ఉంది.

## 60 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**హుజూర్ నగర్ టౌన్, మేజర్ న్యూస్:** అమెరికాలో(ఇండక్టెడ్ ఇన్ టు డిస్టింగు షుడ్ ఇన్వెంటర్స్ గ్యాలరీ ఆఫ్ ఈస్ట్ మాన్ కోడాక్ కంపెనీ) స్థిరపడి ఎన్నో విజయాలు సాధించి హుజూర్ నగర్ కుమంచి పేరు తెచ్చి భారతదేశానికి తిరిగి వచ్చిన కన్నె గుండ్ల రామ్ నరసయ్య వచ్చిన శుభ సంద ర్భంగా 60 సంవత్సరాల తర్వాత బుధవారం కోట లక్ష్మీనరసింహారావు తోటలో పూర్వ విద్యార్థుల సువర్ణసమ్మేళనం నిర్వహించారు ఒకరికి ఒకరు ఆప్యాయతగా పలకరించుకుని ఆనంద ఉత్సవాల మధ్య అపూర్వ సమ్మేళనం జరుపుకున్నారు 19 63-64 హెచ్ ఎస్ సి హుజుర్ నగర్ జడ్పీ హైస్కూల్ బ్యాచి పూర్వ విద్యార్థుల సమ్మేళనం అత్యంత వైభవంగా జరుపుకున్నారు జ్ఞాపికగా ఫోటోలు తీసుకొని ఒకరికి ఒకరు సన్మానం చేసుకొని గ్రూప్ ఫోటోలు పంచుకున్నారు తోటి స్నేహితుల బాగోగులు కూడా ఒకరికి ఒకరు పలకరించుకుంటూ తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో ముత్తినేని వెంకటేశ్వర్లు వేముల వెంకటేశ్వర్లు ఒక్క వంతుల కోటేశ్వరరావు కన్న గుండ్ల రామ్ నర్సయ్య ఎంబి దేవదానం డేవిడ్ రాజ అలుగుబెల్లి లక్ష్మారెడ్డి అలుగుబెల్లి కృష్ణారెడ్డి కోట సూర్యప్రకాశవ ఆకు మడుపుల హనుమంతు కుక్కడపు కాశయ్య కర్నాటి రామయ్య పాల్గొన్నారు.

## ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

**చింతపల్లి, మేజర్ న్యూస్:**




చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వర్ నగర్ లోని శాంతినికేతన్ హైస్కూల్లో స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వివిధ పాత్రలు పోషించారు. అధ్యాపకులుగా ,వివిధ అధికారుల పాత్ర పోషించారు. ముఖ్యమంత్రిగా పోలిశెట్టి .వైష్ణవి, డిప్యూటీ సీఎం గా జోసెఫ్ , విద్యాశాఖ మంత్రిగా నిదా తబుస్సం , హోం మంత్రిగా సహస్ర , ఎంపీలుగా సుమయ్య, పర్వా , ఎమ్మెల్యేలుగా శివకు మార్ నందకిషోర్ ,శ్రీజ ,నిత్యశ్రీ .,ఈ సందర్భంగా శాంతినికేతన్ ప్రిన్సిపాల్ బోదాను. శ్రీనివాస్ విద్యార్థులను అభినందించి ,బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థితికి ఎదిగి పాఠశాలకి ,తల్లిదండ్రులకు పేరు తేవాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల అధ్యాపకులు ,సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

## అర్ధరాత్రి అరెస్టులు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం

**నార్కెట్ పల్లి, మేజర్ న్యూస్ :**



మహాత్మాగాంధీ యూనివర్సిటీలో అర్ధరాత్రి సమయంలో విద్యార్థి నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడకు బుధవారం నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను అడ్డుకుంటామని ప్రకటన చేయకపోయినా తెల్లవారుజామున రాత్రి మూడు గంటల సమయంలో హాస్టళ్లలోకి వెళ్లి విద్యార్థి నాయకులను అరెస్ట్ చేసి నార్కెట్ పల్లి పోలీస్ స్టేషన్కు తరలించడం ప్రజాస్వామ్య విలు వల కు విరుద్ధమని విద్యార్థి వర్గాలు మండిపడుతున్నాయి. అనంతరం విలేకరుల సమావేశంలో విద్యార్థి నాయకులు వాడపల్లి నవీన్ మాట్లాడు తూ ప్రజల మధ్యకు రావాల్సిన నాయకుడు పోలీసు బలగాల అండతో పర్యటనలు నిర్వ హించడం ఆయనకు విద్యార్థి ఉద్యమాలపై ఉన్న భయాన్ని చూపిస్తోందని ఆయనవిమర్శించారు. ప్రశ్నించే స్వరాలను అణచివేయడానికి అక్రమ అరెస్టులు చేయడం సరైన విధానం కాదని, ఇలాంటి చర్యలతో విద్యార్థి ఉద్యమాలను ఎప్పటికీ ఆపలేరని స్పష్టం చేశారు. విద్యార్థుల అభిప్రా యాలు నిరసనలు ప్రజాస్వామ్యంలో భాగమని వాటిని అణచివేయాలని చూసిన నాయకత్వాలు చరిత్రలో నిలవలేదని హెచ్చరించారు. సంభాషణకు బదులగా నిర్బంధాన్ని ఎంచుకోవడం ప్రజాస్వామ్యానికి ముప్పని ఆయన అన్నారు. అరెస్టు చేసిన వారిలో ఏబీవీపీ అధ్యక్షులు హనుమాన్ చారి, ఎస్ఎఫ్ఐ నాయకుడు కర్రెం రవికుమార్ తదితరులు ఉన్నారు

# ప్రకృతి వ్యవసాయంలో జీవ నియంత్రణ పద్ధతులు

## వాతావరణంలోని మిత్ర పురుగులను పరిరక్షించుకోవచ్చు.



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి ఉ జిల్లా వ్యవసాయ శాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఐదు రోజుల ప్రకృతి వ్యవసాయంపై కృషి సఖీల శిక్షణ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు గడ్డిపల్లి మృతిక శాస్త్రవేత్త ఎ.కిరణ్ రైతులకు వివిధ ప్రకృతి వ్యవసాయ పద్ధతులపై శిక్షణ ఇచ్చారు దానిలో భాగంగా ప్రకృతి వ్యవసాయం ద్వారా నేలసారం పెంచడానికి పశువుల ఎరువుల యొక్క ప్రాముఖ్యత, వర్మి కంపోస్ట్ తయారీ, వర్మీవాష్ తయారీ ఉ పంటలకు వాడే విధానం, అజోల్లా పెంచే విధానం, వ్యవసాయానికి పశువులకు మేతగా వాడే విధానాలు, ప్రకృతి వ్యవసాయం ఉత్పత్తులను సర్టిఫికేషన్ ఏ విధంగా చేసుకోవాలి, మర్కెటింగ్ చెసే పద్దతల పై రైతులకు వివరించారు, తర్వాత పురుగులు మరియు తెగుళ్ల యాజమాన్యం పై కే.వి కే - గడ్డిపల్లి సస్య రక్షణ శాస్త్రవేత్త డి ఆదర్శ్ వివరించారు. పత్తి, కంది, మిర్చి, కూరగాయల పంటలలో తొలి దశలో ఆశించే రసం పీల్చే పురుగులకు మూడు రంగుల జిగురు అట్టలను (పసుపు, నీలం, తెలుపు) అమర్చుకోవడం, 1500 పిపిఎం వేప నూనె పిచికారి చేయడం చేసుకోవాలి. రెక్కల పురుగుల యాజమాన్యానికై ఎకరానికి 4 లింగకర్షక బుట్టలను అమర్చుకోవడం గురించి తెలిపారు. అలాగే పొలం లో ఎకరానికి అమార్చుకోవాల్సిన ఒక సోలార్ దీపపు ఎర గురించి తెలిపారు. అలాగే జీవ నియంత్రణ పద్ధతులలో భాగంగా జీవ శలింద్ర నాశినులైన ట్రైకోడెర్మా, సూడోమోనాస్ వాడినచో అన్ని రకాల తెగుళ్ల నుంచి నివారించుకోవచ్చు అలాగే బవేరియా బసియానా మరియు వర్టిసిలియం లకానీ పిచికారి చేసినట్లయితే అన్ని రకాల పురుగుల నుంచి సమర్ధవంతంగా నివారించుకోవచ్చు అని వివరించారు. ఈ కార్యక్రమంలో డీపిడీ ఎటిఎంఎ శ్రీమతి జి. నివేదిత, వ్యవసాయ అధికారులు శ్రీ కె. మల్లారెడ్డి, శ్రీమతి బి. భువనేశ్వరి, కేవీకే శాస్త్రవేత్తలు మరియు 30 మంది రైతులు కృషి సఖీలు పాల్గొన్నారు.

## ఎంపీఓకు సమ్మె నోటీసులు



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** ఎంపీ ఓ ఇబ్రహీంకు సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కే యాకూబ్ కేంద్ర ప్రభుత్వ తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోళ్లను రద్దు చేయాలని 2025 నవంబర్ 21న ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేయాలని సమ్మె నోటీసును ఇచ్చారు విద్యుత్ చట్టం ఉపసంహరించాలని పేదలకు పనికొచ్చే ఉపాధి హామీని 2025 చట్టం ప్రకారం కొనసాగిం చాలని ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అమరవరపు శ్రావణ్ ఉపేందర్ రామారావు నాయక్ ఇషాక్ నవీన్ వీరబాబు నాగరాజు శేఖర్ మధు వెంకటాచారి సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జిట్ట నగేష్ ను గెలిపించండి



చిట్యాల, **మేజర్ న్యూస్:**:చిట్యాల మున్సిపల్ పరిధిలోని ( శివనేనిగూడెం)1 వ వార్డు లో కాంగ్రెస్ బలపర్చిన సిపిఎం కౌన్సిలర్ అభ్యర్థి జిట్ట నగేష్ ను అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరా రెడ్డి విజ్ఞప్తి చేశారు.శివనేనిగూడెం గ్రామంలో బుధవారం నాడు జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమం లో ఆయన పాల్గొని మాట్లాడారు.సర్పంచ్ గా,యం పి టి సి మెంబర్ గా పని చేసి,ప్రజల సమస్యల పై అవగాహన ఉన్న నగేష్ ను గెలిపించాలని కోరారు.శివనేనిగూడెం అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సిపిఎం అభ్యర్థి జిట్ట నగేష్ ను ప్రజలు ఆశీర్వదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నర్రా మోహన్ రెడ్డి,గోంర్ల మహేందర్ రెడ్డి, దేవనక పెద్దయ్య, మల్లెబోయిన మల్లేశం, రుద్రవరం మల్లేష్, గోకుల నరేందర్ రెడ్డి, గాదె గీత, మహిళా సంఘం మండల నాయకురాలుచొప్పరి సంధ్యారాణి కందుల అనిత, రమాదేవి,నాగిళ్ళ సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అవకాశం ఇవ్వండి... అభివృద్ధి చేస్తా

భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:



భూదాన్ పోచంపల్లి మున్సిపల్ 4వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని తనకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని 4వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నల్ల నాగేశ్వర్ ఓటర్లను కోరారు. బుధవారము పురపాలక కేంద్రంలోని 4వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ ప్రచారాన్ని చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డు అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. పట్టణాలు గ్రామాలు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి చెందుతున్నాయని, అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజా పాలనను అందిస్తుందని అన్నారు. పోచంపల్లి మున్సిపాలిటీకి అనేక నిధులను కేటాయించి పోచంపల్లి మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తుందన్నారు. 4వ వార్డులో మౌలిక వసతులు సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చేసేందుకు కృషి చేస్తానన్నారు. వార్డు లోని ప్రజల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. తనకు ఒక్క అవకాశం ఇచ్చి కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుక్క దానయ్య ,నాయకులు కుక్క కుమార్, గ్యార సందీప్,బిక్షపతి ,సుధాకర్ ,బాల్ నరసింహ,మరియు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేసిన కేదారి గౌడ్



రాజపేట,మేజర్ న్యూస్: రాజపేట మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన కుతాటి నరసయ్య మృతి చెందగా. వారి కుటుంబ సభ్యులను స్థానిక ఉపసర్పంచ్, స్వాతి చికెన్ సెంటర్ నమిలే కేదారి గౌడ్ పరామర్శించి రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు. మరియు మండల కేంద్రా నికి చెందిన శామల సత్యనారాయణ అనారోగ్యంతో బాధపడుతుండగా వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 4 వేల ఆర్థిక సాయం వారి కుటుంబ సభ్యు లకు అందజేశారు. కార్యక్రమంలో రవీందర్,రమేష్, బిక్షపతి, రవి, శ్రీను,కనకయ్య, అవినాష్, మహేష్, ఉమేష్, ప్రవీణ్,చింటూ పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం



**కనగల్, మేజర్ న్యూస్:** నాగార్జున ప్రభుత్వ కళాశాల నల్లగొండ విద్యార్థిని విద్యార్థులు నేషనల్ సర్వీస్ స్కీమ్ యూనిట్ 3 మరియు యూనిట్ 5 ఆధ్వర్యంలో కనగల్లు గ్రామంలో శీతాకాల ప్రత్యేక శిబిరం ప్రారంభం కావడం జరిగింది. విద్యార్థినీ విద్యార్థులు గ్రామ ప్రజలకు పారిశుద్ధ్య కార్యక్రమాల పైన అంటువ్యాధుల పైన అవగాహన కల్పించేందుకు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ శిబిరం యొక్క ప్రారంభ సమావేశంలో ఆ గ్రామ సర్పంచ్ నర్సింగు మురళీధర్ గౌడ్ మాట్లాడుతూ మా గ్రామానికి నాగార్జున ప్రభుత్వ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు రావడం చాలా సంతోషకరమని వారు మా గ్రామంలోని ప్రజానీకాన్ని చైతన్య పరచాలని వివిధ కార్యక్రమాల పైన అవగాహన కల్పించాలని కోరారు మహాత్మా గాంధీ యూనివర్సిటీ నేషనల్ సర్వీస్ స్కీమ్ కోఆర్డినేటర్ ఎం వెంకటరమణారెడ్డి పాల్గొని విద్యార్థులకు శిబిరంపైన దిశా నిర్దేశం చేయడం జరిగింది. విద్యార్థులందరూ సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని గ్రామంలోని ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో నాగార్జున ప్రభుత్వ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి రవికుమార్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఆర్గానిక్ ఫార్మింగ్ పైన అవగాహన కల్పించాలని కోరారు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ డి మునిస్వామి మాట్లాడుతూ విద్యార్థులందరూ ముందుండి సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలని కళాశాలకు పేరు తేవాలని సూచించారు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ సృజన కుమారి సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు ఈ కార్యక్రమాన్ని నాగార్జున ప్రభుత్వ కళాశాల నేషనల్ సర్వీస్ స్కీమ్ యూనిట్ 3 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అనిల్ కుమార్ మరియు యూనిట్ 5 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఆదె మల్లేశం ముందుండి నడిపించారు అదేవిధంగా కనగల్లు గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రామకృష్ణ, గ్రామ ఉపసర్పంచ్ చంద్రయ్య పాల్గొనడం జరిగింది.

## సీఎం రేవంత్ రెడ్డి మీటింగుకు తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు



**అడవిదేవులపల్లి, మేజర్ న్యూస్:**మిర్యాలగూడ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మిర్యాలగూడ కి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్నారుఈ సందర్భంగా అడవిదేవులపల్లి మండలం నుండి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సీఎం సభకి తరలివెళ్లారు.

## అడవిదేవులపల్లి బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు



**అడవిదేవులపల్లి, మేజర్ న్యూస్:** మిర్యాలగూడ నియోజకవర్గానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ముందస్తు మాజీ ఎంపీపీ బాలాజీ నాయక్ ని అడవిదేవులపల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి కుర్ర శ్రీను ని అడవిదేవులపల్లి బీఆర్ఎస్ పార్టీ యూత్ నాయకులు మధు రాథోడ్ ని అదుపులోకి తీసుకున్న అడవిదేవులపల్లి పోలీసులు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల హామీలిచ్చి అధికారంలోకి వచ్చి ఏ ఒక్క హామీ నెరవేర్చ కుంట ప్రజలను మోసం చేసుకుంటూ బిఆర్ఎస్ పార్టీ నాయకుల పై అక్ర మ కేసులు పెట్టిస్తూ రాక్షస ఆనందం పొందుతున్నారు కాబట్టి ప్రజలారా మిర్యా లగూడ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులని చిత్తుచిత్తుగా ఓడించి మిర్యాలగూడ మున్సిపాలిటీ పై బీఆర్ఎస్ పార్టీ గుల ాబీ జెండా ఎగరేటట్టు ప్రతి ఒక్క బిఆర్ఎస్ కార్యకర్త కష్టపడాలి కాం గ్రెస్ పార్టీ ప్రభుత్వం చేసిన మోసాలని ప్రతి ఒక్క ఓటర్ ని వివరిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం బాకీకార్డు వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని అన్నారు.

## ప్రారంభ దశలో గుర్తిస్తే క్యాన్సర్ నయం - డాక్టర్ స్వప్న



**ఉప్పునుంతల సూర్య న్యూస్ :** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉప్పునుంతల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి డాక్టర్ స్వప్న ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ స్వప్న మాట్లాడుతూ, ప్రపంచవ్యాప్తంగా అత్యధిక మందిని ప్రభావితం చేస్తున్న తీవ్రమైన వ్యాధి క్యాన్సర్ అని, సరైన అవగాహన లేకపోవడం వల్ల చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు.క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని ఆమె స్పష్టం చేశారు. జీవనశైలిలో మార్పులు, స్క్రీనింగ్ పరీక్షలు, రెగ్యులర్ హెల్త్ చెకప్స్ ఎంతో కీలకమని వివరించారు. సరైన జీవనశైలి పాటిస్తే సుమారు 30 నుంచి 40 శాతం వరకు క్యాన్సర్ కేసులను నివారించవచ్చని పేర్కొన్నారు. ఈ శిబిరంలో భాగంగా విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు. ప్రజలు క్యాన్సర్‌పై అవగాహన పెంచుకుని ముందస్తు పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ స్వప్నతో పాటు డాక్టర్ అభిలాష్, ఎంఎల్‌హెచ్‌పీలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా మండలి భవన నిర్మాణానికి భూమి పూజ



**ఉప్పునుంతల సూర్య న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండల కేంద్రంలోని కంసానిపల్లి గ్రామంలో మహిళా మండలి భవన నిర్మాణానికి గ్రామ సర్పంచ్ చీమర్ల లలిత భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లలిత మాట్లాడుతూ మహిళల సాధికారతకు మహిళా మండలి భవనం ఎంతో ఉపయోగపడుతుందని, మహిళలకు అవసరమైన సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇది కేంద్రంగా నిలుస్తుందని తెలిపారు.గ్రామ అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న ఈ భవన నిర్మాణం మహిళల సామాజిక, ఆర్థిక పురోగతికి దోహదపడుతుందని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సురేష్, ఏఈ మహేష్,మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ, కట్ట శేఖర్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు. - ఆర్డబ్ల్యూఎస్ ఇంట్రా ఏఈ అక్బర్ పాషా



**లింగాల సూర్య న్యూస్:** రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మండలంలోని ఏ గ్రామంలోనూ ప్రజలు తాగునీటి సమస్యలు ఎదుర్కోకుండా పక్క ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని ఆర్డబ్ల్యూఎస్ ఇంట్రా ఏఈ షేక్ అక్బర్ పాషా సూచించారు. బుధవారం మండల పరిధిలోని అవుసలికుంట గ్రామంలో భగీరథ నీటి సరఫరాను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పెషల్ డ్రైవ్ డ్రింకింగ్ వాటర్ లో భాగంగా రాబోయే వేసవి కాలాన్ని  దృష్టిలో ఉంచుకొని త్రాగునీటికి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు మండలంలోని వివిధ గ్రామాలలో ఈ స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోడావత్ మంగమ్మ, పంచాయతీ కార్యదర్శి ఎన్ చంద్రయ్య, గ్రామస్తులు స్వామి, కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమ్రాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాక్ పార్లమెంట్.




**పదర. సూర్య న్యూస్ :** అమ్రాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నాడు మాక్ పార్లమెంట్. చెలిమి కార్యక్రమం పాఠశాల ఉపాధ్యాయులు నిరంజన్. కృష్ణవేణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్పీకర్ గా పి చందు. సెక్రటరీ గా మహాలక్ష్మి. ప్రధానమంత్రిగా గణేష్. ప్రతిపక్ష నాయకుడిగా తిరుపతి వ్యవహరించారు. విద్యార్థులైనప్పటికీ మంచిగా నటించారని పాఠశాల ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలకిషన్. కృష్ణయ్య. శ్రీరామ్. శంకర్. చందు లాల్. నిరంజన్. జేత్య. హరిలాల్. కృష్ణవేణి. మల్లేశ్వరి. నీలాబాయి.. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టు కుటుంబానికి రూ.లక్ష చెక్కు అందజేత

**- నెలకు 3 వేల రూపాయలు పెన్షన్ మంజూరు**

**- తెలంగాణ మీడియా అకాడమీ చేయూత**

**- జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు (టీయూడబ్ల్యూజేహెచ్-143) చందునాయక్**



**లింగాల, సూర్యన్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టు అమరుల కుటుంబాలకు తెలంగాణ మీడియా అకాడమీ అండగా నిలుస్తోందనీ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, టీయూడబ్ల్యూజే (హెచ్--143) చందు నాయక్ తెలిపారు. రాష్ట్రంలో వందలాది కుటుంబాలకు భరోసా కల్పిస్తుందన్నారు.బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ మీడియా అకాడమీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా 17 మంది జర్నలిస్టుల కుటుంబాలకు పెన్షన్ మంజూరు చేసి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమం అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరగగా, ముఖ్య అతిథులుగా శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, విద్యా మరియు ప్రజా వ్యవహారాల సలహాదారు కేశవరావులు హాజరయ్యారు.లింగాల మండలానికి చెందిన సీనియర్ జర్నలిస్టు రఘుపతి రాథోడ్ గత ఏడాది మృతి చెందగా, ఆయన కుటుంబానికి తెలంగాణ మీడియా అకాడమీ ద్వారా మంజూరైన రూ.లక్ష చెక్కును ఆయన భార్య అలివేలుకు అందజేశారు. అలాగే, అలివేలుకు మీడియా అకాడమీ నెలకు రూ.3 వేలు చొప్పున ఐదేళ్లపాటు పెన్షన్ అందించనున్నట్లు జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, టీయూడబ్ల్యూజే (హెచ్--143) చందు నాయక్ తెలిపారు. అండగా నిలిచిన తెలంగాణ మీడియా అకాడమీకి, సహకరించిన చందునాయక్‌కు అలివేలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, జర్నలిస్టు సంఘం రాష్ట్ర నాయకులు చందునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి.




**కల్వకుర్తి సూర్యన్యూస్:** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికకర్షక ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని సివిల్ సప్లై గోదాం హమాలీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు బాలయ్య అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 12న జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో సివిల్ సప్లై గోదామ హమాలీలను పాల్గొంటామని తెలియజేస్తూ సివిల్ సప్లై స్టాక్ పాయింట్ కల్వకుర్తి గోదాం ఇన్చార్జి శశిధర్ రావు కు సమ్మె నోటీస్ యూనియన్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా బాలయ్య మాట్లాడారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్, బడా పారిశ్రామికవేత్తలకు దేశ సంపద దోసి పెడుతూ అసంఘటితరంగా కార్మికులు, రైతులకు వ్యవసాయ కూలీలకు నష్టం కలిగించే చట్టాలను అమలు చేయాలని చూస్తున్నదని కేంద్రంపై మండిపడ్డారు. ప్రధానంగా నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి వచ్చి కార్మికులకు తీరని నష్టం చేస్తుందని వెంటనే లేబర్ కోడ్ లను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వామపక్షాల పోరాటంతో తెచ్చినటువంటి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా అమలు చేసి వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలని, నూతన విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సార్వత్రిక సమ్మెలో యూనియన్లకు అతీతంగా, ఎలాంటి యూనియన్ లేని కార్మికులు కూడా హమాలీ ఆటో వన నిర్మాణం తదితర అసంఘటిత రంగా కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బాలయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బి, ఆంజనేయులు, సివిల్ సప్లై గోదాం హమాలీ యూనియన్ నాయకులు జంగయ్య, యాదయ్య, పర్వతాలు, బీరయ్య, కృష్ణ, నరేష్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

## జాతీయ స్థాయిలో బంగారు పతకాలు సాధించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు

**- అభినందించిన మండల విద్యాధికారి శ్రీనివాసరెడ్డి. - ఈ విజయం మండల విద్యార్థులకు స్ఫూర్తి పిడి బాలసుబ్రమణ్యం**



**పెద్దకొత్తపల్లి. సూర్యన్యూస్:** గ్రామీణ ప్రాంతాల నుంచి జాతీయ స్థాయికి చేరుకుని ప్రతిభను చాటడం సాధారణ విషయం కాదు. అలాంటి అరుదైన ఘనతను సాధించి పెద్దకొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గ్రామానికి, మండలానికి గర్వకారణంగా నిలిచారు. జనవరి 28, 29, 30 తేదీలలో నిర్వహించిన 26వ జాతీయ స్థాయి స్క్వే ఛాంపియన్‌షిప్ 2025,26 పోటీల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శనతో జాతీయ స్థాయిలో బంగారు పతకాలు సాధించారు. కఠినమైన పోటీల మధ్య ధైర్యం, పట్టుదల, క్రమశిక్షణతో ఆడిన ఈ విద్యార్థుల విజయం అందరినీ ఆకట్టుకుంది.ఈ విజయంపై స్పందించిన మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు జాతీయ స్థాయిలో బంగారు పతకాలు సాధించడం అత్యంత ఆనందకరం. చదువుతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులు ముందుండటం అభినందనీయం. ఇలాంటి విజయాలు మిగతా విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయి అని అన్నారు. విద్యాశాఖ తరపున పూర్తి సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు.పాఠశాల పీడీ బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో క్రీడలకు ఇస్తున్న నిరంతర ప్రోత్సాహమే ఈ విజయానికి కారణం. విద్యార్థుల విజయం మిగతా విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తుంది. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో మరిన్ని పతకాలు సాధించేలా కృషి చేస్తాం  అని పేర్కొన్నారు.గత సంవత్సరంలో కూడా ఇదే పాఠశాల విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని మెడల్స్ సాధించడం గమనార్హం. ఉపాధ్యాయుల మార్గదర్శనం, తల్లిదండ్రుల ప్రోత్సాహం విద్యార్థుల కృషి కలిసివచ్చినప్పుడే ఇలాంటి గొప్ప విజయాలు సాధ్యమవుతాయని గ్రామ పెద్దలు అభిప్రాయపడ్డారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజేతలను ఘనంగా అభినందించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పేరు జాతీయ స్థాయిలో వినిపించడం పట్ల గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిసిఆర్బిడిఎస్పీ

**- బాలాజీ నాయక్, - అమరచింత మండల కేంద్రంలో భద్రతా పరిస్థితులపై ఆరా**

**- ఎన్నికల శాంతికి భంగపరిచే ప్రయత్నాలు ఏవైనా కఠిన చర్యలు తప్పవు**

**- సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పై ప్రత్యేక దృష్టి :**

**- శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా అన్ని వర్గాల ప్రజలు సహకరించాలి**



**ఆత్మకూరు /సూర్య న్యూస్:** మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో అమరచింత మున్సిపాలిటీ పరిధిలోని కాలనీ, ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను వనపర్తి డిసిఆర్బీ డీఎస్పీ శ్రీ బాలాజీ గారు విస్తృతంగా పరిశీలించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, సజావుగా, పారదర్శకంగా నిర్వహించడమే లక్ష్యంగా ఈ పరిశీలన చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద చేపట్టనున్న భద్రతా ఏర్పాట్లపై ఆత్మకూరు సీఐ శివకుమార్, అమరచింత ఎస్సై గార్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ రోజున ఓటర్లు ఎలాంటి భయం లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేలా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే పోలింగ్ సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వర్తించాలని, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాల పరిధిలో 100 మీటర్ల నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రజలు తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని డిఎస్పీ గారు స్పష్టం చేశారు. ఎలాంటి ప్రలోభాలు, గుంపులుగా చేరడం, అనుమానాస్పద కదలికలు జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. అదేవిధంగా అమరచింత జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాన్ని కూడా పరిశీలించారు. కౌంటింగ్ ప్రక్రియ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలని, భద్రతా చర్యలను మరింత పటిష్టంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అమరచింత, ఖానాపూర్‌లో ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టీ చెక్‌పోస్ట్‌ను తనిఖీ చేసిన డిఎస్పీ గారు, అక్కడ విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి అప్రమత్తంగా తనిఖీలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ రూ.50,000/- కంటే ఎక్కువ నగదు తరలించాలంటే తప్పనిసరిగా సరైన ఆధారాలు చూపించాలని, లేనిపక్షంలో నగదు సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు సీఐ శివకుమార్, అమరచింత ఎస్సై స్వాతి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మండల్ కమిషన్ సిఫార్సులు అమలు చేయకపోవడం వల్లే బీసీలకు అన్యాయం

## మండల్ కమిషన్ సిఫార్సులు అమలు చేసి ఉంటే ఓబీసీల జీవితాలలో వెలుగులు నిండేవి : బిజెపి నేత కర్ణ శ్రీధర్



హైదరాబాద్, మేజర్ న్యూస్: మండల్ కమిషన్ సి పర్సులో అమలు చేసి ఉంటే ఓబీసీల జీవితాల్లో వెలుగులు నిండే వాని బిజెపి నాయకులు కర్ణ శ్రీధర్ అన్నారు. దేశానికి స్వాతంత్ర్యము వచ్చిన తర్వాత దేశంలో సామాజిక న్యాయ సాధాన కోసం ఏర్పాటు అయినా కమిషన లలో ముక్యమయినాటిలో మండల్ కమిషన్ ఒకటి 1979 లో ఈ కమిషన్ ఏర్పాటు అయిందన్నారు. ఈ కమిషన్ దేశ వ్యాపంగా పర్యటించి పేదరికం ఆధారంగా కాకుండా విద్యా సామాజిక వెనుకబాటు తనం ఆధారంగా చేసుకొని ప్రభుత్వానికి 15 సిఫార్సులతో కూడిన ఒక నివేదికను ప్రభుత్వానికి 1980 అందించినది 1990 విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ ప్రభుత్వం మండల్ కమిషన్ సిఫారసులను అమలుకు పునుకున్నది కాని అగ్రవర్ణాలనుండి అనేక వ్యతిరేకత వచ్చింది అయినా విశ్వనాథ ప్రతాప్ సింగ్ ప్రభుత్వం పడిపోయినప్పటికీ కేంద్ర ప్రభుత్వ విద్యా ఉద్యోగాల్లో 27% ఓ బి సి రిజర్వేషన్ అమలుచ్చేసిందన్నారు. వీటితో పాటు 2లేదా 3 సిఫారసులను అమలు చేసినారు ఆ తర్వాత వచ్చిన ప్రధానమంత్రి పీవీ నరసింహారావు కాంగ్రెస్ ప్రభుత్వం క్రిమిలేయర్ తీసుకవచ్చింది ప్రస్తుతం ఉన్న ఆదాయం 8 లక్షలు దాటితే వారు రిజర్వేషనకు అనర్హులు గా నిర్ణయించారని తెలిపారు.

**మండల కమిషన్ ప్రధాన సిఫార్సులు**

1). ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ , 2). రాష్ట్రాల్లో బలమైన కోర్పొరేషన్స్ ఏర్పాటు, 3). బీసీలకు ప్రత్యేక బడ్జెట్ ఏర్పాటు, 4). భూమి పంపిణి ఆర్టిక వనరుల్లో ప్రత్యేక వాటా, 5). బ్యాంకు రుణాల్లో బీసీలకు ప్రత్యేక వాటా 6). చట్ట సభల్లో ప్రతినిధ్యం కోసం ప్రత్యేక చర్యలు 7). క్రిమిలేయారును చట్టభద్దంగా న్యాయ బద్దంగా అమలుచ్చేయాలు 8). సమయను సారంగా బీసీ జనగనన , 9). గ్రామీణ బీసీ ల అభివృద్ధికోసం ప్రత్యేక చర్యలు 10). విటన్నిటిని అమలు చేయడానికి ఒక ప్రత్యేక సంస్థ ఏ విదంగా 15 సిఫార్సులను మండల్ కమిషన్ అప్పటి ప్రభుత్వానికి సిఫార్సు చేసింది కాని ప్రభుత్వాలు నేటి వరకు మండల్ కమిషన్ గురించి మాట్లాడటం లేదు మండల్ కమిషన్ ను సంపూర్ణనంగా అమలుచ్చేస్తే ఓబీసీ లు దేశవ్యాప్తంగా అభివృద్ధి చెందేవరన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు మండల్ కమిషన్ సిఫారసులను అమలుమీద ద్రుష్టి పెట్టాలి దేశాభివృద్ధి అంటే మిలియనర్స్ బిలియనిర్స్ అభివృద్ధి కాదు సాధారణ సగటు మనిషి అభివృద్ధి నిజమైన అభివృద్ధి కాబట్టి బీసీ లంతా సంగతిట్టామై మండల్ కమిషన్ అమలుకోసం పోరాటాలు చేయాలి లేదంటే ఇంకా ఎన్ని దశబ్దాలు అయినా మన బతుకులు మారవు అధికారంలో భాగస్వామ్యం రాదు వనరులలో వాటా లభించదు రాయితీలు కాదు, రాగ్యధికారమే మన నినాదం కావాలన్నారు. తద్వారని బీసీలకు మేలు జరుగుతుందని తెలిపారు.

# హీరో శ్రీకాంత్‌ను అభినందించిన తెలుగు సారస్వత పరిషత్

- హీరో శ్రీకాంత్ ను అభినందించిన తెలుగు సారస్వత పరిషత్
- క్షేమంగా వెళ్లి లాభంగా రండి సినిమా విడుదలై 25 సంవత్సరాల సందర్భంగా శుభాకాంక్షలు
- సినీ నిర్మాత ఎడిటర్ మోహన్ ను సైతం అభినందించిన సభ్యులు
- తెలుగు భాషా పరిజ్ఞానంను తెలుగు సార్వసత పరిషత్ కృషి చేస్తుంది



హైదరాబాద్, మేజర్ న్యూస్: క్షేమంగా వెళ్లి లాభంగా రండి సినిమా విడుదలై 25 సంవత్సరాలు అయిన సందర్భంగా ఆ చిత్ర దర్శకులు రాజా వన్నెం రెడ్డిని ఆ సినిమా హీరో, నటులు శ్రీకాంత్ ని జాతీయ తెలుగు సారస్వత పరిషత్ తరపున అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముందుగా 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేక్ కట్ చేసి హీరో శ్రీకాంత్ సినిమా షూటింగ్ సందర్భంగా జరిగిన అనుభవాలు, ఆ సినిమా విజయానికి కారకులైన వారందరినీ అభినందించడం జరిగింది. అప్పుడే పాతిక సంవత్సరాలు అయిపోయాయని ఆశ్చర్యపడ్డారు. ఆ సినిమా నిర్మాత ఎడిటర్ మోహన్ ను ఆ సినిమాలో నటించిన వారి అందరి సహకారం వల్ల ఆ సినిమా అద్భుత విజయం సాధించిందని అన్నారు. సినిమా దర్శకులైన రాజ వన్నెము రెడ్డిని శ్రీకాంత్ అభినందించారు. రాజా వన్నెం రెడ్డికి ఇది మొదటి సినిమా అని, ఆ సినిమాని అద్భుతంగా తీసి ప్రేక్షకులకు కి ఎంతో ఆనందం కలిగించారని, హైదరాబాదులో ఓడియన్ థియేటర్లో 100 రోజుల ఆ సినిమా ఆడటం తనికి ఇంకా గుర్తుందని, తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో థియేటర్లో ఆ చిత్రం వంద రోజులు పండగ చేసుకుని మరపురాని అనుభూతిని కలిగించిందని అన్నారు. రాజా వన్నెము రెడ్డి మాట్లాడుతూ ఆ సినిమాలో దర్శకుడిగా తనకు అవకాశం ఇచ్చిన ఎడిటర్ మోహన్ ను వారి సతీమణి ను తలుచుకుని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రముఖ నిర్మాత తుమ్మలపల్లి రామ సత్యనారాయణ మాట్లాడుతూ శ్రీకాంత్ నిర్మాతలు హీరో అని, నిర్మాతల క్షేమం కోరే ఉత్తమ నటుడు అని ఎన్ని సంవత్సరాలు అయినా శ్రీకాంత్ గ్లామర్ లో ఏ మాత్రం వాసి తగ్గలేదని అన్నారు. ఈ కార్యక్రమాన్ని జాతీయ తెలుగు సారస్వత పరిషత్ కార్య నిర్వాహక అధ్యక్షులు కేశిరాజు రాంప్రసాద్ మాట్లాడుతూ రాజా వన్నెం రెడ్డి అద్భుతంగా ఈ చిత్రాన్ని తీర్చిదిద్దారని వారిని అభినందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ చంద్రహాస్, డాక్టర్ ఏ వి ఆర్ మూర్తి, పద్మ వర్మ అల్లూరి ఈ కార్యక్రమం నిర్వహణలో పాల్గొన్నారు.

# ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా
# రెనోవా హాస్పిటల్స్ ఆధ్వర్యంలో భారీ క్యాన్సర్ అవగాహన బైక్ ర్యాలీ




హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని, క్యాన్సర్ పట్ల ప్రజల్లో అవగాహన పెంచే లక్ష్యంతో రెనోవా గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ బుధవారం నగరంలో 300 బైకులతో భారీ అవగాహన బైక్ ర్యాలీని నిర్వహించింది. "క్యాన్సర్‌ను జయించడం సాధ్యమే -- భయం వీడండి, అవగాహనే మీ రక్షణ కవచం" అనే నినాదంతో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. క్యాన్సర్ నివారణ, ముందస్తు గుర్తింపు, క్రమమైన స్క్రీనింగ్ ప్రాముఖ్యతపై ప్రజలను చైతన్యవంతుల్ని చేయడం ఈ ర్యాలీ ప్రధాన ఉద్దేశ్యం. రెనోవా సెంచరీ హాస్పిటల్స్--బంజారా హిల్స్, రెనోవా సౌమ్య క్యాన్సర్ సెంటర్--కార్ఖానా, డిడిహెచ్ రెనోవా క్యాన్సర్ సెంటర్--విద్యానగర్, రెనోవా బిబి క్యాన్సర్ హాస్పిటల్--మలక్‌పేట్ నుంచి బయలుదేరిన బైక్ ర్యాలీలు నినాదాలు, ప్లకార్డులతో హుస్సేన్ సాగర్ వెస్ట్ పార్క్, నెక్లెస్ రోడ్ వద్ద సమ్మేళనం అయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా త్రినాథ్ నరుకుల్లా, కమాండెంట్, స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్, తెలంగాణ హాజరై మాట్లాడారు. ఒకప్పుడు ప్రాణాంతకంగా భావించిన క్యాన్సర్, నేడు సమయానికి గుర్తించి సరైన చికిత్స అందిస్తే నియంత్రించదగినదిగా, అనేక సందర్భాల్లో పూర్తిగా నయం అయ్యే వ్యాధిగా మారిందని ఆయన తెలిపారు. ఇటువంటి అవగాహన కార్యక్రమాలు ప్రజలలో అపోహలను తొలగించడంలో కీలకమని పేర్కొంటూ రెనోవా హాస్పిటల్స్ సేవలను ఆయన అభినందించారు. గౌరవ అతిథిగా పాల్గొన్న కె. శశి శ్రీ, అడిషనల్ డైరెక్టర్ (అడ్మినిస్ట్రేషన్), డైరెక్టరేట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ మాట్లాడుతూ, మహిళల ఆరోగ్య పరిరక్షణలో ముందస్తు గుర్తింపు, క్రమమైన స్క్రీనింగ్, ఆరోగ్యకర జీవనశైలి అత్యంత కీలకమని అన్నారు. మహిళలు బ్రెస్ట్ సెల్ఫ్ ఎగ్జామినేషన్ వంటి స్వీయ పరీక్షలను క్రమం తప్పకుండా చేయాలని, అనుమానాస్పద లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. డా. శ్రీనివాస్ జూలూరి, చీఫ్ కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజిస్ట్ మాట్లాడుతూ ఆధునిక వైద్య సాంకేతికతలతో క్యాన్సర్ చికిత్సలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని తెలిపారు. సమయానికి చికిత్స అందితే క్యాన్సర్‌ను జయించడం సాధ్యమని, ఆరోగ్యకర జీవనశైలే క్యాన్సర్‌కు ఉత్తమ రక్షణ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డా. ఇండీవర్ కిరణ్ (మెడికల్ డైరెక్టర్), డా. హేమంత్ కుమార్, డా. పి. సత్య దత్తాత్రేయ,డా. రాజేష్ బొల్లం,డా.ఎల్. యుగంధర్ శర్మ, డా. సయ్యద్ అక్రమ్ కె, డా. మహమ్మద్ అబ్దుల్ అజీమ్, రెనోవా గ్రూప్ సీఓఓ రవీంద్రనాథ్ గరగ, సీటీఓ జనార్ధన్ తదితర వైద్యులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని క్యాన్సర్ అవగాహన సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు.

# ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం

## డి.సి కి సమ్మె నోటీస్ అందజేసిన సిఐటియు నాయకులు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃఫిబ్రవరి 12 వ తేదీన జరుగనున్న దేశ వ్యాప్తసమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు నాయకులు కోరారు. ఈ మేరకు హయత్‌నగర్ సర్కిల్ డిప్యూటీ కమీషనర్ ను కలిసిన సిఐటియు నాయ కులు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు రంగారెడ్డి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కీసరి నర్సిరెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, నూతన విద్యుత్ బిల్లును ఉపసంహరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు హయత్‌నగర్ సర్కిల్ కన్వీనర్ చింతపల్లి కృష్ణయ్య, జిహెచ్ఎమ్‌సి కార్మికుల సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆలేటి ఎల్లయ్య, ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల సంఘం అధ్యక్షులు ముషం నరహరి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సిద్ధి వినాయక హిల్స్ కాలనీలో సిసి రోడ్ల నిర్మాణానికి శంఖుస్థాపన



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని శ్రీ సిద్ధి వినాయక హిల్స్ కాలనీలో 19 లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న సిసి రోడ్ల నిర్మాణానికి బుధవారం కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో సిసి రోడ్ల నిర్మాణం పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని, దశల వారిగా కాలనీలోని ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు సుబ్బరావు యాదవ్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌యాదవ్, గీతారాణి, ప్రధాన కార్యదర్శి మహేందర్‌రెడ్డి, కోశాధికారి సుధాకర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శి ప్రసాద్, రామిరెడ్డి, సలహాదారులు కైలాస్‌పతి, భాస్కర్, బ్రహ్మయ్య, కార్యవర్గ సభ్యులు సంపత్‌కుమార్, వెంకటేశ్వర్‌రావు, శ్రీ కాంత్, భారతి, బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శి గంగం ప్రేమ్‌నాద్, విష్ణువర్ధన్‌రెడ్డి, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల రుణ మాఫీ నిధులు విడుదల చేయండి

## చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃచేనేత కార్మికులకు రుణమాఫీ అమలు చేయడానికి వీలుగా 16 కోట్ల రూపాయల నిధులను విడుదల చేయాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతికుమార్ కోరారు. ఈ మేరకు కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ముషం నరహరితో కలిసి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (ఓ.ఎస్.డి ) విద్యాసాగర్‌కు చేనేత కార్మిక సంఘం నాయకులు వినతి పత్రం సమర్పించారు. 2024 సెప్టెంబర్ ఎల్బీనగర్‌లో జరిగిన పద్మశాలి సంఘం సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేనేత కార్మికుల లక్ష లోపు బ్యాంక్ రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించి ఏడాదిన్నర దాటిందని గుర్తు చేశారు. రుణమాఫికి సంబందించిన 33 కోట్ల రూపాయలకు జి.ఓ ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. చేనేత పారిశ్రామిక సహకార సంఘాల క్యాష్ క్రెడిట్ రుణమాఫి, 12 సంవత్సరాల నుండి ఎన్నికలు జరుపకుండా ఉన్న సహకార సంఘాలకు ఎన్నికలు జరపాలని, షరతులు లేకుండా చేనేత భరోసా పథకం అమలు చేయాలని ఈ సందర్భంగా వారు ఇచ్చిన వినతి పత్రంలో కోరారు.

# అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా... గెలిపించండి

## కాంగ్రెస్ పార్టీ 10వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్

**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:**

భూదాన్ పోచంపల్లి మున్సిపల్ 10వ వార్డు అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని తనను ఆశీర్వదించి గెలిపించాలని 10వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం వారు వార్డులో ఇంటింటికి తిరుగుతూ తనను గెలిపించాలని ఓటర్లను కోరారు. వార్డు అభివృద్ధి సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. పట్టణాలు గ్రామాలు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి చెందుతున్నాయని, అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజా పాలనను అందిస్తుందని అన్నారు. పోచంపల్లి మున్సిపాలిటీకి అనేక నిధులను కేటాయించి పోచంపల్లి మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తుందన్నారు. 10వ వార్డులో మౌలిక వసతులు సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చేసేందుకు కృషి చేస్తానన్నారు. వార్డు



లోని ప్రజల సంక్షేమానికి కృషి చేస్తానన్నారు. తనకు ఒక్క అవకాశం ఇచ్చి కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గునిగంటి రమేష్ గౌడ్ , మోటె రాజు, అంకం వినోద్ ,నక్క శ్రీనివాస్, మోటె మహేష్ ,కొయ్యడ నరసింహ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు 2వ ఎడిషన్ సిఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

**మునుగోడు,మేజర్ న్యూస్:** మునుగోడు నియోజకవర్గంలో 2వ ఎడిషన్ ముఖ్యమంత్రి కప్--2025 క్రీడా పోటీలు, జెడ్పిహెచ్ఎస్ మునుగోడు ప్రాంగణంలో నిర్వహించబడుతున్నాయని మునుగోడు మండల అభివృద్ధి అధికారి గంగుల యుగంధర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడా పోటీలు గురువారం



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉదయం 10.00 గంటలకు ప్రారంభం అయి శుక్రవారం ముగుస్తాయన్నారు. వివిధ క్రీడా విభాగాల్లో గెలుపొందిన క్రీడాకారులకు శుక్రవారం సాయంత్రం 4:00 గంటలకు బహుమతుల ప్రధానోత్సవం ఉంటుందని తెలిపారు. మండలంలోని అన్ని గ్రామ సర్పంచులు క్రీడా పోటీలకు సకాలంలో తప్పనిసరిగా హాజరై, క్రీడాకారులను ప్రోత్సహించి విజయవంతం చేయాలని కోరారు.

## సీఎం రేవంత్ రెడ్డి సమావేశానికి తరలి వెళ్లిన సంఘం మహిళలు



**కనగల్, మేజర్ న్యూస్:** మండలం లోని అన్ని గ్రామ పంచాయతీల నుంచి మిర్యాలగూడలో సీఎం రేవంత్ రెడ్డి మీటింగ్ కు మహిళా సంఘం సభ్యురాలు బుధవారం భారీ ఎత్తున తరలి వెళ్లారు. కనగల్ , పర్వతగిరి, చర్ల గౌరారం, లింగోటం, తదితర గ్రామాల నుంచి సంఘం ఆధ్వర్యంలో భారీగా సీఎం రేవంత్ రెడ్డి సభకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలని అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్లి శ్రీ శక్తి ద్వారా వడ్డీ లేని రుణాలను ఇస్తూ మహిళలను స్వశక్తిగా ఎదిగేందుకు ముందడుగు వేస్తూ వారినిఅభివృద్ధి వైపు నడిపిస్తామన్నారు. కార్యక్రమంలో ఏపీఎం విశ్వేశ్వరయ్య, సీసీలు, సంఘమండల అధ్యక్ష కార్యదర్శులు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిఈఎల్ టి శిక్షణకు వెంపటి ఉపాధ్యాయురాలు నవీన ఎంపిక



**తుంగతుర్తి, మేజర్ న్యూస్:** తుంగతుర్తి మండలం వెంపటిమండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు నిమ్మన బోంన నవీన సిఈఎల్ టీ (కోర్స్ ఆఫ్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ట్రెనింగ్) శిక్షణకు ఎస్సీఈఆర్టీ (స్టేట్ కౌన్సిల్ ఆఫ్ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ట్రెనింగ్) ఆధ్వర్యంలో ఎంపికయ్యారు. బెంగుళూరులోని ఆర్ ఐఈ (రీజనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లీష్) లో దాదాపు 30 రోజులపాటు నిర్వహించబోయే కోర్స్ ఆఫ్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ శిక్షణకు సూర్యాపేట జిల్లా నుండి ఎంపికయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకట్రామనర్సమ్మ మాట్లాడుతూ...సిఈఎల్టీ వంటి ప్రతిష్ఠాత్మకమైన ఇంగ్లీష్ లాంగ్వేజ్ శిక్షణకు ఉపాధ్యాయురాలుఎంపిక కావడం ఎంతో గర్వకారణమని ఎస్సీఈఆర్టీ ఆధ్వర్యంలో, బెంగుళూరులోని ఆర్ఐఈలో జరుగుతున్న ఈ శిక్షణ ద్వారా ఆమె పొందే జ్ఞానం, అనుభవం పాఠ శాల విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, మరింత ఉత్తమమైన బోధన అందించాలని ప్రధానోపాధ్యాయురాలు మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం శుభాకాంక్షలు తెలుపుతూ, ఈ శిక్షణలో విజయవంతంగా పాల్గొని తిరిగి రావాలని కోరారు.

## బిఆర్ఎస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి



**మోత్కూర్, మేజర్ న్యూస్:** మోత్కూరు మున్సిపాలిటీ ఎన్నికలలో పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ కోరారు బుధవారం మున్సిపల్ పరిధిలోని 2,7,5,9,10 వార్డులలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమన్వయంతో పనిచేసి బిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బుజిలాపురం 5వ వార్డుకు చెందిన కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మలిపెద్ది మల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు పనునూరి యాదయ్య, నాయకులు చుక్క సైదులు సుజాత, పెద్ద మల్లయ్య కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి గాదరి కిశోర్ కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లోకి చేరారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు మున్సిపాలిటీ సమన్వయకర్త నేపూరి ధర్మేందర్ రెడ్డి బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ అభ్యర్థి చేరాల లహరి కిరణ్ ని గెలిపించండి

**భూదాన్ పోచంపల్లి, మేజర్ న్యూస్:**



భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ 10వ వార్డు బిఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి చేరాల లహరి కిరణ్ కుమార్ లను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్ అన్నారు. బుధవారము మున్సిపల్ పరిధిలోని పదవ వార్డులో అభ్యర్థి చేరాల లహరి కిరణ్ లతో వారు ఇంటింటికి తిరుగుతూ ప్రచారాన్ని చేశారు. ఈ సందర్భంగా అభ్యర్థి తనని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వార్డులోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోట మల్లారెడ్డి, సారా బాలయ్య గౌడ్,చిలువేరు బాల నరసింహ,గునిగంటి మల్లేష్ గౌడ్ ,చేరాల నరసింహ, తంగేళ్ల దశరథ, అజ్జు , దొడ్డమోని దినేష్ యాదవ్,కొయ్యడ కిరణ్, బాలరాజు ,గునిగంటి శేఖర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘం భవనానికి శంకుస్థాపన..



**చివ్వేంల, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఉంద్రుగొండ గ్రామ పంచాయతీ పరిధిలో బూరా మహిళా సంఘం భవనానికిబుధవారం గ్రామ సర్పంచ్ గుడిసె రామకృష్ణ ఆధ్వర్యంలో మహిళా సంఘం భవనానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళలు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుద అని మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ బూజు రాహుల్, ఉప సర్పంచ్ పల్లేటి వీరమ్మ వెంకన్న గ్రామ పంచాయతీ కార్యదర్శి రామకోటి వార్డు సభ్యులు పల్లేటి విజయ్,దాసరి లింగయ్య ,మేడబోయిన విజయ,కంపాటి నాగరాజు ,పల్లేటి సావిత్రి సుధీర్,మహిళా సంఘం అధ్యక్షులు రాలు కోడి యల్లమ్మ ఎదీఖ గుండు ఉమ ఉంద్రుగొండ ప్రజలు మహిళలు పెద్దలు పాల్గొన్నారు

## కాంగ్రెస్‌తోనే పురపాలక అభివృద్ధి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి

### 22వ వార్డులో పార్టీ కార్యాలయం ప్రారంభం.



**కోదాడ, మేజర్ న్యూస్:** మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం 22వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి తునాం కృష్ణ ఎన్నికల కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మున్సిపాలిటీలో ఇప్పటికే వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. వార్డులో తునాం కృష్ణ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు,కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.